క్లుప్తంగా

పంట నమోదుకు తుది గడువు నేడే

ముచ్చింతాల(పెనుగంచిప్రోలు): రైతులంతా తమ పంటల వివరాలను నమోదు చేసుకునేందుకు తుదిగడువు శుక్రవారంతో ముగియనున్నందున అందరూ ఆయా పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని ముచ్చింతాల గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ జి.స్వప్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కేంద్రంలో పంట నమోదుతోపాటు ఈకేవైసీ చేయించుకోవాలని ఆమె కోరారు.

పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ



పెనుగంచిప్రోలు: మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి పాఠశాలలకు వచ్చిన వంట పాత్రలను గురువారం ఎంపీపీ మార్కపూడి గాంధీ చేతుల మీదుగా ఆయా పాఠశాలల హెచ్ఎంలకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని మొత్తం 33 పాఠశాలలకు గిన్నెలు, గరిటెలు, ఇతర వస్తువులన్నీ పంపిణీ చేశారు. జగనన్న గోరు ముద్ద ద్వారా ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు.పాఠశాలల హెచ్ఎంలు ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ డి.రవీంద్ర, ఏవో సిద్దారెడ్డి, సీఆర్పీలు పాల్గొన్నారు.

సమాఖ్య భవనానికి శంకుస్థాపన



వత్సవాయి : మండల కేంద్రం వత్సవాయిలో నిర్మించనున్న మండల సమాఖ్య భవనానికి సామినేని విమలాభాను ఫౌండేషన్ చైర్‌పర్సన్ సామినేని విమలాభాను గురువారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ఇబ్బందిపడుతుండటాన్ని గుర్తించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను నూతన భవన నిర్మాణానికి రూ.35లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. మహిళా సాధికారితే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పీడీ శ్రీనివాసరావు, సర్పంచ్ భూక్యా సీతమ్మ, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీషరమేష్, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకరరావు, సొసైటీ అధ్యక్షుడు రంగిశెట్టి ముత్తయ్య, వైస్ ఎంపీపీ కొలికిపోగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



జగ్గయ్యపేట అర్బన్: పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు చేపట్టిన ఊర చెరువు అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కోరారు. ఊర చెరువు సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేస్తున్న తాత్కాలిక కంచెను గురువారం ఆయన పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ చెరువు అభివృద్ధి పనులకు సంబంధించి తాత్కాలికంగా చేపట్టిన నిర్మాణాల వద్ద ప్రజలు చెత్తాచెదారాలను పడవేయవద్దన్నారు. ఊర చెరువును ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు యుద్ధప్రాతిపదికన జరుగుతున్న పనులకు ఆటంకం కలిగించరాదని కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు తన్నీరు నాగేంద్ర, గుంజ లక్ష్మణ్ ఉన్నారు.

జగన్ పాలనలో ప్రతి కుటుంబానికి మేలు

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలులో మాట్లాడుతున్న విప్ ఉదయభాను, పక్కన నాయకులు



తుర్లపాడులో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

పెనుగంచిప్రోలు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పెనుగంచిప్రోలు సచివాలయం–2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాలకు ఎంతమేర లబ్ధి చేకూరిందో లబ్ధిదారులకు వివరించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే ఉదయభాను మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. దళారులతో పనిలేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయనే విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. గ్రామంలో సుమారు రూ.60లక్షలతో డ్రైనేజీ పనులు చేపట్టడంతోపాటు పోలీస్‌స్టేషన్ నుంచి శ్రీతిరుపతమ్మవారి ఆలయం వరకు రహదారి అభివృద్ధి పనులను త్వరలో చేపడతామన్నారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పాలన చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించి రాబోయే ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని కోరారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేల్పుల రవికుమార్, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, వైస్ ఎంపీపీలు గుంటుపల్లి వాసు, కనగాల శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి నరసింహారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, పార్టీ మండల మాజీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, తహసీల్దార్ కె లక్ష్మీకల్యాణి, ఏవో సిద్దారెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సముచితస్థానం..

చందర్లపాడు(నందిగామ టౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీవర్గాలు సంతోషంగా ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలంలోని తుర్లపాడు, ముప్పాళ్ల గ్రామాల్లో గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సంక్షేమ పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను పూర్తిగా విస్మరించాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఆయా వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతోపాటు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు. మంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులతోపాటు నామినేటెడ్ పదవులు సైతం సింహభాగం కేటాయించారన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భారీ స్థాయిలో నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తూ అన్ని వర్గాలకు మేలు చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు పలకాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నల్లాని రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు పెరమసాని నరసింహారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, నల్లాని అయ్యన్న, బండారుపల్లి కపిల్, నల్లాని సాయి, వలంటీర్‌లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి..

కంచికచర్ల : మండలంలోని కొత్తపేట ఎంపీయూపీ పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో కె.శిల్ప తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పాల్గొంటారని వివరించారు. ఈ వైద్యశిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్



నందిగామ: మండలంలోని ఐతవరంలో వసంత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు ఇంటి వద్ద నుంచి పలు రకాల పిండి వంటలను తయారు చేసుకొచ్చి ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. అనంతరం ఆహార పదార్థాలను విక్రయించి, వచ్చిన నగదును విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ మహాలక్ష్మి మాట్లాడుతూ సరుకులు కొనుగోలు చేయడం, ఆహార పదార్థాలుగా తయారు చేయడం, వాటిని విక్రయించడం వంటి పనుల ద్వారా విద్యార్థుల్లో ఆలోచన శక్తిని పెంచుతాయని వివరించారు.



అందరికీ ఆరోగ్య భరోసా

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



కేతవీరునిపాడులో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు



కొణతాలపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్

నందిగామ టౌన్ : రాష్ట్రంలో పేదలందరికీ ఆరోగ్య భరోసా కల్పించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. మండలంలోని కేతవీరునిపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి కార్పొరేట్ ఆస్పత్రులకు కొమ్ముకాస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం నిరుపేదల పక్షాన నిలిచి ప్రభుత్వాస్పత్రుల ద్వారా కార్పొరేట్ తరహా వైద్యసేవలందిస్తున్నారని చెప్పారు. ఎంపీపీ అరిగెల సుందరమ్మ, సర్పంచ్ నెలకుదిటి శిరీష, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, వైఎస్ఎన్ ప్రసాద్, గోనెల సీతారామయ్య, సచివాలయ ఉద్యోగులు, వైద్యారోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విభరింతలపాడులో..

చందర్లపాడు మండలం ఏటూరు గ్రామ సచివాలయం పరిధిలోని విభరింతలపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే జగన్‌మోహనరావు గురువారం ప్రారంభించారు. వైద్యపరీక్షల అనంతరం కళ్లజోళ్లు, మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ ఏశమ్మ, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, చల్లగుండ్ల వేణు, దశరథ రామారావు పాల్గొన్నారు.

చిల్లకల్లులో 550మందికి వైద్యపరీక్షలు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): మండలంలోని చిల్లకల్లులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీడీవో రమేష్‌బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. శిబిరంలో వైద్యులు అనిల్‌కుమార్, నాగరాణి, కీర్తిరెడ్డి పాల్గొని 550మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జానకిరామయ్య, గోపి, ఇజ్రాయిల్, కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు.

614మందికి వైద్యపరీక్షలు

సుబ్బాయిగూడెం(పెనుగంచిప్రోలు):పేదలకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి పేర్కొన్నారు. మండలంలోని సుబ్బాయిగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. మొత్తం 614మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ జి.పూర్ణయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు బెజవాడ శ్రీనివాసరావు, వైద్యులు పి.ఇందిర, వాసంతి, రమేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

మత్సవాయి మండలంలో...

మక్కపేట(వత్సవాయి) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదల పాలిటవరమని ఎంపీడీవో ఎస్వీ ప్రసాద్ తెలిపారు. మక్కపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రతి గడపను సందర్శించి అనారోగ్యంతో బాధపడుతన్న వారిని గుర్తిస్తున్నారన్నారు. 60 రకాల వైద్యపరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు వివరించారు. సర్పంచ్ గుడేటి శారమ్మ, ఎంపీటీసీ ఆళ్ల సత్యంకుమారి, సొసైటీ అధ్యక్షుడు కొండబోలు బ్రహ్మం, వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల రమేష్, కేఆర్ భరద్వాజ్, కేవైఎస్ శర్మ, పీఆర్ ఏఈ సుందరరామయ్య, పంచాయతీ కార్యదర్శి కొమరగిరి సంగ్రాంత్, వీఆర్వో జి స్వామి పాల్గొన్నారు

వీరులపాడు మండలంలో..

కొణతాలపల్లి(వీరులపాడు): నిరుపేదలకు వైద్యం అందని గడ్డు పరిస్థితుల నుంచి ప్రభుత్వాస్పత్రుల్లో సైతం కార్పొరేట్ వైద్యం అందించే స్థాయికి వైద్యరంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. మండలంలోని కొణతాలపల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. వైద్యపరీక్షల అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, సర్పంచ్ నంద్రు సౌజన్య, ఉప సర్పంచ్ అయిలూరి నర్సిరెడ్డి, వైద్యాధికారి గౌతమ్, తహసీల్దార్ ఆశయ్య నాయక్ పాల్గొన్నారు.

గండేపల్లిలో...

గండేపల్లి(కంచికచర్ల) : ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేశారని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. మండలంలోని గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా ప్రతిఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు వివరించారు. అనంతరం పోషకాహార స్టాళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు పిల్లి భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి, సొసైటీడైరెక్టర్ బి.రవికుమార్, నాయకులు మంగలపూడి కోటిబాబు, కృష్ణా రంగారావు, మట్టా చంద్రశేఖరరెడ్డి, బి రవికుమార్, తలమాల కిషోర్‌బాబు, సంగం దేవరాజు, వేల్పుల రమేష్, పరిటాల రాము, ఆవల రమేష్, పంచాయతీ కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, జిల్లేపల్లి రత్నాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హుస్సేన్‌బీ పాల్గొన్నారు.



చిల్లకల్లు వైద్యశిబిరంలో ...



సుబ్బాయగూడెంలో కిట్లు పంపిణీ చేస్తున్న నాగమణి



గండేపల్లిలో కిట్లను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

నందిగామ బ్రాంచికెనాల్‌కు త్వరలో నీటి విడుదల



ఫోన్‌లో ఎన్ఎస్‌పీ అధికారులతో మాట్లాడుతున్న ఉదయభాను

వత్సవాయి: రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. రైతులతో కలిసి తెలంగాణా రాష్ట్రం చెరువు మాదారం ట్యాంక్‌ను గురువారం ఆయన పరిశీలించారు.ఎన్ఎస్‌పీ డీఈ సంతోష్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.రైతులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే సాగునీటిని విడుదల చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నాలుగైదు రోజులలో నందిగామ బ్రాంచ్ కెనాల్‌కు సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆందోళన పడవద్దన్నారు. సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కేడీసీసీ బ్యాంకు డైరక్టర్ కొమ్మినేని రవిశంకర్, నాయకులు వూట్ల నాగేశ్వరరావు, పెనుగంచిప్రోలు వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు పాల్గొన్నారు.

త్వరితగతిన హైవే బస్టాండ్ పనులు పూర్తిచేస్తాం



హైవే బస్టాండ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను, ఆర్టీసీ ఆర్ఎం దానం

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన హైవే ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణాన్ని వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేసి పట్టణ ప్రజలకు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. జాతీయ రహదారికి ఆనుకుని ఫుడ్ ప్లాజా వెనుక స్థలంలో రూ.1కోటి నిధులతో నిర్మిస్తున్న హైవే బస్టాండ్ నిర్మాణ పనులను ఆర్టీసీ ఆర్ఎం దానంతో కలసి గురువారం ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకేసారి నాలుగు బస్సులు ఆగేలా ప్లాట్‌ఫాం నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఎలక్ట్రికల్ చార్జింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బస్టాండ్ నిర్మాణం పూర్తయితే జాతీయ రహదారి వరకు పట్టణం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆయన వివరించారు.

మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కఠారి హరిబాబు, పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, మండల సచివాలయాల కన్వీనర్ కన్నమాల శామ్యూల్ పాల్గొన్నారు.

నూతన పాఠశాల భవనాలు ప్రారంభం



నూతన భవనాలను ప్రారంభిస్తున్న డీఈవో రేణుక, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు

చందర్లపాడు(నందిగామ టౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలం రామన్నపేటలో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ పాఠశాల భవనాలను డీఈవో రేణుకతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ముందుగా పాఠశాల తరగతి గదులు, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ నాడు–నేడు కార్యక్రమం ద్వారా రూ. 2.06 కోట్ల వ్యయంతో పాఠశాల భవనాలను నిర్మించి విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించినట్లు చెప్పారు. గతంలో రామన్నపేట, గుడిమెట్ల గ్రామాల విద్యార్థులు కోనాయపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు వెళ్లేవారని కానీ నేడు ఆ పరిస్థితికి స్వస్థి పలికి రెండు గ్రామాల మధ్యలో పాఠశాల ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, ఎంపీపీ ఏశమ్మ, నాయకులు ఆల ప్రభు, రామయ్య, శ్రీను, వైఎస్ఎన్ ప్రసాద్, సురేష్, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ నందిగామ కమిటీ ఎన్నిక

నందిగామ: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్టీయూ)నందిగామ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మార్కపూడి ప్రభాకర్ రావు, పటాపంచల రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు షేక్ నవాబ్ జానీ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులను యూనియన్ సభ్యులు అభినందించారు.

నేడు నవాబుపేటలో వైద్యశిబిరం

నవాబుపేట(పెనుగంచిప్రోలు): మండలంలోని నవాబుపేటలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్వీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొంటారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన

నందిగామ టౌన్:మండలంలోని కేతవీరునిపాడులో చేపట్టిన ఆర్టీసీ బస్ షెల్టర్ నిర్మాణ పనులకు శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ రాజ్యసభ మాజీ సభ్యుడు సుజనాచౌదరి నిధులు రూ.10లక్షలతో బస్ షెల్టర్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ఎంపీపీ అరిగెల సుందరమ్మ, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, గోనెల సీతారామయ్య, వైఎస్ఎన్ ప్రసాద్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ మృతి

కొత్తపేట(కంచికచర్ల) :మండలంలోని కొత్తపేట ఎంపీయూపీ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ముప్పాళ్ల కల్యాణ్(31) గుండెపోటుతో గురువారం మృతిచెందారు. ఒక్కసారిగా గుండెలో నొప్పి రావడంతో ఇంటి వద్ద కుప్పకూలిపోయిన కల్యాణ్‌ను కుటుంబసభ్యులు వైద్యశాలకు తరలిస్తుండగా, మార్గమధ్యంలో మృతిచెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచి ప్రత్తిపాటి సునీత, ఉపసర్పంచి ముప్పాళ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచి ముప్పాళ్ల నాగేశ్వరరావు, నాయకులు ప్రతిపాటి కృష్ణమూర్తి తదితరులు కల్యాణ్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కల్యాణ్ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్ ఫోన్ ద్వారా ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పోస్టాఫీసులో కొనసాగుతున్న విచారణ



ఖాతాదారుల పాస్‌పుస్తకాలు పరిశీలిస్తున్న విచారణాధికారి మౌలాలి

నవాబుపేట(పెనుగంచిప్రోలు): స్థానిక బ్రాంచి పోస్టాఫీసులో నగదు గోల్‌మాల్ ఘటనపై విచారణ కొనసాగుతోంది. కొద్ది రోజులుగా నందిగామ హెడ్ పోస్టాఫీసు సిబ్బంది బ్రాంచిలో ఖాతాదారుల పుస్తకాలను తెప్పించి పరిశీలన చేస్తున్నారు. గురువారం కూడా పలువురు ఖాతాదారులు వచ్చి తమ సేవింగ్ ఖాతా పుస్తకాలను తీసుకువచ్చి తనిఖీ చేయించుకున్నారు. తాము ఖాతాలో జమచేసిన నగదు జమకాలేదంటూ కమలమ్మ, యు.గోపితిరుపతమ్మ ఆవేదన వ్యక్తంచేశారు.సేవింగ్స్ ఖాతా పుస్తకాలను కూడా పోస్టాఫీసు సిబ్బంది ఎప్పుడూ తమ వద్దే ఉంచుకునేవారని ఆరోపించారు. లక్షలాది రూపాయల నగదు గోల్‌మాల్ అయిందని ఖాతాదరులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈసందర్భంగా విచారణాధికారి మౌలాలి మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 600 ఖాతాలకు సంబంధించిన పాస్‌బుక్‌లు పరిశీలన చేస్తున్నామని, రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో పరిశీలన పూర్తవుతుందన్నారు. అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఖాతాదారులు నష్టపోకుండా చూస్తామని వివరించారు.

BOI ★ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జగ్గయ్యపేట బ్రాంచ్, ఎన్.టి.ఆర్. జిల్లా
డోరు నెం. 6-1173/1బి, కోదాడ రోడ్డు - 521175, ఫోన్ 08654-224757

బంగారు నగల వేలం ప్రకటన

[illegible]

అక్కౌంటు నెంబరు	పేరు/చిరునామా	స్థూల బరువు	నికర బరువు
[illegible]	[illegible]	30	25
[illegible]	[illegible]	16.70	15
[illegible]	[illegible]	39.8	35
[illegible]	[illegible]	50.80	51

తేదీ : 12-10-2023 సం/- బ్రాంచి మేనేజర్



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నందిగామ డివిజన్
79950 92114 (నందిగామ)
99122 20547 (జగ్గయ్యపేట)
Office mail : sakshiads@gmail.com